# కలం - by శాన్యా

Back Home

అనుభవాల సంతల్లో
హడావిడిగా తిరుగుతూ
నరాలు మీటుకొనే
మనసు చేసే అపశృతులు వింటూ
యెక్కడో జార విడుచుకున్నా నా కలాన్ని

సముద్రపు కన్నీటిలో అణువు అణువూ తడిసాను
చీకటి నిట్టూర్పులో అణువు అణువూ మండాను
మూగ నెత్తుటి వేదనలో తనువంతా కాలాను

సమాధి గోడలని చీల్చుకొని వచ్చి
సరికొత్త రూపాన నీ చేతుల్లో మెరుస్తాను

రెప్పలపై కలలని మోసుకుంటూ
వెలుగు లేని కన్నుల్లో భవిష్యత్తుని
మోసుకుంటూ గాలి అలలు మీద నడుస్తున్నాను...

---

మీ సూచనలు, సలహాలు శాన్యా కి తెలియచేయండి.
Photo courtesy: Ravi Vemuri